164) రామక్రియ

ప॥ ఏల మమ్ము గాసిసేసే రింకా మీరు । కాలముతో నిలిచెను కైవల్యపదవి ॥

చ॥ పాదములు హరినామపఠనచే బాపుకొంటి । కైపుగ జిత్రగుప్తుడా కవిలె గట్టు ।
కోపుల బుణ్యములెల్ల గోవిందుని కిచ్చితిమి । పూపలస్వర్గముత్రోన భుజవేయరో ॥

చ॥ ఆతుమలో నజ్ఞాన మాచార్యుడే పాపె । ఆవల జన్మాలవాకి లటు ముయ్యరో ।
చేత హరిదాస్యమున జీవన్ముక్తుడనైతి । జాతియధర్మములాల సంబంధము విడరో ॥

చ॥ పరమాత్మ చింతచేత బదుకు నిశ్చయమాయ । ధర గైవసము గావో తగుచిత్తమా ।
యిర వైనశ్రీవేంకటేశు డేలుకొనె మమ్ము । పరదేవతలు మాకు బనిలేదు మీరు ॥